# మ్యారేజ్‌డే

* మీ పెళ్ళినాటి ఫోటోను పంపించినచో ఈ పత్రికలో ప్రచురించగలము.



వరుడు: ఎం. దుర్గా మల్లేశ్వరరావు, వధువు: విజయలక్ష్మి, వివాహతేదీ: 11–4–90, స్థలం: ముస్లింవీధి, అమలాపురం



వరుడు: కె. శివప్రకాష్, వధువు: జయంతి, వివాహతేదీ: 1–2–91, స్థలం: మహబూబ్‌నగర్.



వరుడు: ముద్దా వెంకటేశ్వర్లు, వధువు: దాసరి శారద, వివాహతేది: 16–11–88, స్థలం: నాయుడుపేట.

## మినీకథ ఆక్సిడెంట్

"అమ్మ ఆక్సిడెంట్‌లా వుండాలి, మిగతా సగం పనయ్యాక!" చెప్పా నాకు ఎదురుగా వున్న 'అవ్యక్త' వ్యక్తితో, ఓ కవరందించి.

అతను మాట్లాడలేదు. అతని మెర్క్యురీ కోటెడ్ కూలింగ్ గ్లాసెస్‌మీద నా ముఖం కనిపిస్తోంది టెన్షన్‌లో "ఫోటో రీసెంట్‌గా తీసిందేగా?" వెనుకవున్న అడ్రస్ చదువుతూ అడిగాడు.

"అఫ్‌కోర్స్!"

ఫోటోలోంచి నన్ను చూస్తున్న డేవిడ్‌ను చూడగానే తాగుతున్న ఫ్రూటీ చేదుగా అనిపించింది. డేవిడ్‌ను దేవుడిదగ్గరకు పంపే పనిమీద ఇక్కడకు రావలసి వచ్చింది. నా ఏకైక కూతురు లత కోసం... 'రిస్క్' తీసుకోక తప్పలేదు.

"పనవ్వగానే ఫోన్ చేస్తా. డబ్బు పంపండి" చెప్పాడు అతను.

వచ్చిన పని అయిపోయింది. లేస్తూ చెప్పాను. "గుర్తుంచుకో... అమ్మ ఆక్సిడెంట్‌లా వుండాలి... లేకపోతే పోలీసులు బాధపడతారు."

లత నా మాట వింటే ఎంత 'శ్రమ' తప్పేది? కానీ నాకు తెలుసు ఆ పిల్ల పట్టుదల. నాకంటే మొండి! ఇంకొకరిని పెళ్ళి చేసుకోడానికి, ఎన్ని రకాలుగా, ఎంతమంది, చెప్పినా ఒప్పుకోదు. అందుకే యాభైవేలు ఖర్చు!!

మర్నాడు పుదయం 'ఇదే ది–డే!' చెప్పుకున్నా నాకు బ్రేక్‌ఫాస్ట్ వేస్తున్నప్పుడు, లత ఏదో సంశయించడం గమనించాను.

"ఏమంటున్నాడు హీరో?" కావాలని అడిగా.

"పెళ్ళికి మీరు ఒప్పుకున్నారని చెప్తే నమ్మలేకపోయాడు డాడీ! కానీ..."

"కానీ?"

"పెళ్ళి చర్చిలోనే జరగాలంటున్నారట వారి తల్లిగారు..."

'వారి' తల్లిగారు!! ఆడపిల్ల... ఎప్పటికీ (ఖర్చైపే!) 'ఆడ'పిల్లే!

లత ముఖంలో అదోలాంటి మెరుపు. తన పెళ్ళి కోరుకున్నవాడితో జరుగబోతోందన్న ఆనందంతో కాబోలు...

'ఆ' కాల్ సాయంత్రం దాకా రాలేదు! ఎంత ప్రయత్నించినా టెన్షన్ పెరిగిపోతోంది నాకు. కొంపదీసి డేవిడ్ చావకుండా, గాయాలతో బ్రతికాడా? అందువల్లే 'కాల్' రాలేదా? 'ప్రేమ అంగవైకల్యాన్ని చూడదు' అంటూ లత అతన్నే పెళ్ళి చేసుకుంటుందా...? ఇంకాస్త క్లియర్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి వుండాల్సింది... అయినా అతను 'మంచి' అనుభవశాలి... ఎలాంటి 'లూజ్ ఎండ్స్' వదలడు. నన్ను నేనే సమాధానపర్చుకుంటున్నాను. ఇంతలో ఫోన్ మ్రోగింది. మరుక్షణం "హల్ రెడ్డి స్పీకింగ్" అన్నా.

"రాంగ్ నంబర్!"

సంతోషంగా ఫోన్ పెట్టేసాను. అది కోడ్. సరిగ్గా తొంభైసెకెన్ల తర్వాత మళ్ళీ మ్రోగింది ఫోన్." రెడ్డి హియర్.

"ఇందాక ఆంధ్రాబ్యాంక్ నుంచి వస్తున్న ఓ 'చేతక్'ను లారీ ఢీ కొట్టింది!"

"అలాగా!" ఆనందంతో గుండె కలుక్కుమంది.

"డేవిడ్ అనే వ్యక్తి అక్కడికక్కడే చనిపోయాడు..."

నా గుండె వేగంగా కొట్టుకుంటోంది.

"... ఇద్దర్నీ మార్చురీకి తీసుకెళ్ళారు..."

వింటున్న నాకు నా చెవులమీద అనుమానం వచ్చింది.

"ఇద్దర్నా?"

"అమ్మాయి కూడా?" అంత గట్టిగా నేనెప్పుడూ అరవలేదు.

"స్పాట్‌డెడ్.... పాపం తన గులాబీరంగు మఢీదార్ ఎర్రిమఢీదార్‌గా మారిపోయింది.!"

నాగుండె వేగం తగ్గిపోసాగింది.

— యస్.డి.గిరి.